RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 23 పేజీలు: 08 సోమవారం 07 జూలై 2025

## కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా



ప్రజా గొంతుక డెస్క్ కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్పాలనలో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా అని నిలదీశారు. నిరంతరం రాష్ట్రంలో రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోందన్నారు. కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీశ్రావుకు అలవాటైపోయిందని ఎద్దేవా చేశారు. పంట వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ప్రతి పంట సీజన్లో రైతులను ఆందోళనకు గురి చేసి, గందరగోళపరచాలనే దుర్బుద్ధి బీఆర్ఎస్ నేతలదని చెప్పారు. నిరుడు వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారని తెలిపారు. ఆ విషయాన్ని మరిచిపోయి హరీశ్రావు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. యాసంగి సీజన్‌కు ముందు కూడా బీఆర్ఎస్ ఇలాంటి అబద్ధాలు మాట్లాడిందని చెప్పారు. రైతులోకాన్ని ఆందోళనకు గురి చేయాలని అప్పుడు కూడా కుటిల ప్రయత్నాలు చేశారని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి చెప్పారు.

## కొత్త జిల్లాల వారీగా కోడి గుడ్ల టెండర్లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణరాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల విద్యాసంస్థలు, వసతి గృహాలకు కోడిగుడ్ల సరఫరాకు జిల్లా స్థాయిలోనే వికేంద్రీకృత టెండర్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.కొత్త జిల్లాల వారీగా టెండర్లు ఆహ్వానించనుంది. అంగన్‌వాడీ గుడ్ల సరఫరాకు జోనల్ టెండర్‌ను రద్దు చేసి న సర్కారు.. ఇప్పటికే కలెక్టర్ చైర్మన్‌గా 15 మంది సభ్యులతో కొనుగోలు కమిటీని ఏర్పాటు చేయాలని ఉత్తర్వులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జిల్లా స్థాయి టెండర్ నోటిఫికేషన్‌ను ఐదారు రోజుల్లోనే ఇవ్వనున్నట్లు సమాచారం



## అర్హులైన రైతుల ఖాతాల్లో త్వరలోనే నిధుల జమ

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ ఒకసారి రైతుల మెడపై చేయి వేసింది. అన్నదాత సుఖీభవ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తూ, నిధులు వారి ఖాతాల్లోకి జమ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేయబోయే పీఎం కిసాన్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా తనవంతు నిధులు కలిపి మొదటి విడతగా ఒక్కొక్కరికి ఏకంగా రూ.7,000 చొప్పున పంపిణీ చేయనుంది.ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకానికి అర్హుల జాబితా సిద్ధమైంది. ప్రభుత్వం రూపొందించిన జాబితాలో మీ పేరు ఉందా లేదా అన్నదాన్ని తెలుసుకోవడం చాలా సులభం. అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆధార్ నంబర్ ఎంటర్ చేస్తే మీ పేరు, గ్రామం, జిల్లా వంటి వివరాలు వెంటనే కనిపిస్తాయి. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా తీర్చిదిద్దారు.





## వందేభారత్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

ప్రజా గొంతుక డెస్క్ మహబూబబాద్ జిల్లా తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అప్ లైన్ లో 428/11 వద్ద మధ్యాహ్నం ఎద్దును ఢీ కొట్టింది. ఎద్దును ఢీకొట్టడంతో ఇంజన్ ముందు భాగం ఊడిపడింది.



## ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శం

ప్రజా గొంతుక డెస్క్ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఒక్క ఏడాదిలోనే ఈ పథకానికి రూ.22 వేల కోట్లు ఖర్చు చేసి 4.5 లక్షల మంది పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లా మధిరలో ఆదివారం మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందించారుగత పదేళ్లు అధికారంలో ఉన్న వారు 'డబుల్‌బెడ్ రూం' పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా తాను, సహచర మంత్రులమంతా ధృడసంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు.

## తెలంగాణకు రెయిన్ అలర్ట్..

### మూడు రోజులు వర్షాలు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో మూడు రోజుల పాటు పలు చోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని చోట్ల భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు వానలు పడతాయని చెప్పింది.15 జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు, ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.మరోవైపు హైదరాబాద్ లోనూ పలు చోట్ల మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.



## కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరువే..!

ప్రజా గొంతుక డెస్క్ రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు ఎగ్గొట్టడమే కాకుండా ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరువు ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జులై 9న దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయండి

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్







ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూర్ ఆదివారం సిపిఐ కార్యాలయం భగత్ సింగ్ భవన్లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్ మాట్లాడుతూ జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను విధావంతం చేయాలని లేబర్ కోడ్ అమలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకు రావటం వల్ల కార్మికలకు హక్కులు లేకుండా చేసే ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంది. 1) పారిశ్రామిక సంబంధాల కోడ్ ఈ కోడ్ తో ట్రేడ్ యూనియన్ చట్టం,పారిశ్రామిక వివాదాల చట్టం,స్టాండింగ్ ఆర్డర్ చట్టం కార్మిక చట్టాల రద్దు 2) వేతనాల కోడ్ ఈ కోడ్ తో వేతనాల చెల్లింపు చట్టం,కనీస వేతనాల చట్టం,బోనస్ చెల్లింపు చట్టం,సమాన పనికి సమాన వేతన చట్టం ఈ కార్మిక చట్టాలు రద్దు 3)సామాజిక భద్రతా కోడ్ ఈ కోడ్ తో 9 కార్మిక చట్టాల రద్దు. 4) వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్. ఈ కోడ్ తో 13 కార్మిక చట్టాలు రద్దు ఇట్లా కార్మికులకు హక్కులు లేకుండా కేవలం కార్పొరేట్ వ్యాపార వర్గాలకు మాత్రమే అనుకూల చట్టాల వల్ల కార్పొరేట్ వ్యాపార వర్గాలకు వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు మాత్రమే ఈ 4 లేబర్ కోడ్ లు ఉపయోగపడతాయని కార్మికులు మాత్రం హక్కులు కోల్పోతారు అని విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ బయ్యా మొగిలి తాండూర్ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బాణేష్, మాజీ ఎంపీపీ కామెర మల్లయ్యా, మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, మలిశెట్టి సత్యనారాయణ ఆర్గనైజేషన్ కార్యదర్శి వాసాల నాగరాజు మండల కోశాధికారి పట్టి శంకర్, మండల కార్యవర్గ సభ్యురాలు దాసరి లక్ష్మీ, శాఖ కార్యదర్శి కొండ సాయి కుమార్,హమాలీ యూనియన్ తాని శ్రీనివాస్,కామెర దుర్గయ్యా, మెట్టుపల్లి ధర్మయ్యా, లు పాల్గొన్నారు

## తండ్రి జ్ఞాపకార్థం సిమెంట్ కుర్చీలు అందజేసిన ఆనంద్ గుప్త.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 06:మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామ వాస్తవ్యులు మొగుడంపల్లి ఆనంద్ గుప్తా వారి యొక్క తండ్రి గారి జ్ఞాపకార్థం మొగుడంపల్లి పండరి పేరు మీదుగా గ్రామంలో సొంత ఖర్చులతో 77 వేల రూపాయల విలువ గల 32 సిమెంట్ కుర్చీలను గ్రామంలోని హనుమాన్ల గుడి, గాంధీ బొమ్మ,రేషన్ షాపు, పోచమ్మ తల్లి గుడి, వైకుంఠధామంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్తులు మొగుడంపల్లి ఆనంద్ గుప్తా కు ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా మొహరం పండుగ వేడుకలు.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జూలై 06: మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని గ్రామాలలో మొహరం పండుగ వేడుకలను ముస్లిం మత పెద్ద ఆధ్వర్యంలో ఘనంగా పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. త్యాగ గుణాన్ని గౌరవించేందుకు, వీరత్వం నుంచి స్ఫూర్తి పొందేందుకు, జరుపుకునే మొహరం పండుగ మానవాళిలో ఐక్యతను చాటడమే పండుగ ముఖ్య ఉద్దేశం. పీర్ల ఊరేగింపు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కులమతాలకు అతీతంగా, ఊరేగింపు కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 124 జయంతి

ప్రజాగొంతుక (పాపన్నపేట జులై 6)ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124 జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల అనుసారం పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ శామ ప్రసాద్ ముఖర్జీ, స్థాపించిన జనసంగ్ తర్వాత భారతీయ జనతా పార్టీగా అవతరించి కేవలం రెండు సీట్లతో మొదలై ఈరోజు మూడోసారి దేశాన్ని ప్రగతి పథంలో ముందు నడిపిస్తుందని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ప్రగతి పథంలో దూసుకు వెళ్తుందని రానున్న ఎన్నికలలో నరేంద్ర మోడీ,స్ఫూర్తితో తెలంగాణలో కూడా బిజెపి జెండా రెపరెపలాడుతుందని నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు బి కొండ రాములు ప్రధాన కార్యదర్శి నాగభూషణం ఓబిసి మోర్చా అధ్యక్షుడు వడ్ల బాగేష్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ గౌస్ మండల నాయకులు దుర్గయ్య రాంబాబు అన్నారం రాజు శంకరయ్య మరియు బీజేవైఎం నాయకులు చెవుల శ్రావణ్ కుక్కుల రాజు ప్రవీణ్ అశోక్ నాగ మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## నేడు మన్ననూరులో మంత్రి పొంగులేటి పర్యటన

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చెంచు లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ఉదయం 8:00 గంటలకు హైదరాబాద్‌లోని నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి, ఉదయం 10:30 గంటల ప్రాంతంలో మన్ననూరు మృగవాణి గెస్ట్ హౌస్‌కు చేరుకోనున్నారు. అక్కడ స్థానిక రెవెన్యూ అధికారులతో సమావేశమై ప్రస్తుత సమస్యలపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం అమ్రాబాద్ మండలంలో పిడబ్ల్యూడి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన,గిరిజన భవన కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ నిర్వహించనున్నారు. ఇక తర్వాత చెంచు ఆదివాసీ లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల పత్రాలు మంత్రి స్వయంగా అందజేయనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పర్యటన సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాటలు అవస్తవం.

### హాఫిజ్ మొల్సబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 6)కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల్లోనే అభివృద్ధిలో దూసుకుపోతుంది అని మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ ముల్సాబ్ అన్నారు,నిన్న జరిగిన విలేకరుల సమావేశం లో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడిన మాటలు పూర్తిగా అవస్థవమని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సబ్ పేర్కొన్నారు, ప్రభుత్వం ఏర్పడిన 19నెలల్లోనే ఇచ్చిన గ్యారంటీ లను అమలు పరచమన్నారు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ లకు ఉచిత కరెంటు, 500లకే గ్యాస్, 10లక్షల ఆరోగ్య, ఒకే సారి 2లక్షలు రుణ మాఫీ, సన్న వడ్లకు 500బోనస్, రైతు భరోసా, నిరుద్యోగులకు 58వేల ఉద్యోగాలు, ఉద్యుగులకు మొదటి తారీకు జీతాలు, పేదలకు సన్న బియ్యం, నియోజకవర్గం నికి 3500ఇందిరమ్మ ఇండ్లు ఇవి ప్రజాప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు మీకు కనిపించడం లేదా అని హాఫిజ్ మొల్సబ్ ప్రశ్నించారు, అలాగే మెదక్ ఎమ్మెల్యే రోహిత్ గారు మెదక్ మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్, చర్చి మరియు ఏడుపాయల అభివృద్ధి కి 60కోట్లు మంజూరు తేవడం జరిగింది అని రాబోయే రోజుల్లో తప్పకుండ మెదక్ ను అభివృద్ధి పథం లో నడిపిస్తారు అని అన్నారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం నిలబడుతాం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర నియోజకవర్గ కేంద్రంలో స్థానిక పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల మంజూరు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని అర్హులైన వారికి ఇండ్ల మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ మా సంక్షేమ పథకాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాల ఆందోళన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఇల్లు ఆత్మగౌరవమే లక్ష్యం ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక్క ఏడాదిలో 22 వేల కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డుపుట్టిన బిడ్డ నుంచి వృద్దిడి వరకు సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి కుట్రలు పన్నుతున్నాయి ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిటారుగా నిలబడి పని చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిరలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కోటి పది లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్దిడి వరకూ ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం కేవలం ఏడాదిన్నర కాలంలోనే అందించాం అన్నారు. ప్రజల అవసరాలను ఓట్లుగా మార్చుకొని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు వారి అవసరాలు తీర్చుకున్నారు తప్ప ప్రజల ఇబ్బందులు తీర్చలేదని డిప్యూటీ సీఎం ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు



## మొహరం వేడుకల్లో పాల్గొన్న పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 06:మెదక్ జిల్లా.శివంపేట మండలం, బిజిలిపూర్ గ్రామంలో పదవ మొహరం వేడుకల్లో పాల్గొని పీర్లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన ప్రముఖ సంఘ సేవకులు, శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా , మొహరం వేడుకలకు విరాళం 10,000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాజల్ ,అజిజ్,పొచ్య కిషోర్ యాదవ్, ఆంజనేయులు యాదవ్,సాటర్, ఆరిఫ్,ఊసన్, మహమ్మద్ గ్రామ యువకులు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారికి ఆశీర్వచనాలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుచింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆలస్యం నాగేశ్వరరావు రాధిక కుమార్తె ఓణీలు ఫంక్షన్స్ సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య ఎల్లంపల్లి చిన్న అప్పారావుసిపిఎం పార్టీ కార్యదర్శి రైతు అప్పారావు సిపిఎం నాయకులు ఆలస్యం రవి టీవీ9 ఆలస్యం అప్పారావు ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ బోడెపుడి కిరణ్ ఆలస్యం శ్రీనివాసరావు ఆలస్యం నాగేశ్వరరావు జొన్నలగడ్డ సందీప్ రెడ్డి ఆలస్యం శంకర్ ఆలస్యం పుల్లారావుతదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసును అందజేస్తున్న కార్మిక సంఘాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





ఈనెల 9వ తారీకు వివిధ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆరోజు వ్యాపార సంస్థలు బందు చేసి వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొనాలని బోనకల్ మండల వివిధ వ్యాపార షాపులకు బోనకల్ మండల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు బోయినపల్లి వీరబాబు తెల్లాకుల శ్రీనివాసరావు జొన్నలగడ్డ సునీత గుగులోతు నరేష్ ఉప్పర శ్రీను బూర్గుల అప్పచారి గద్దె రామారావు, ఎస్.కె షీలార్ ఎస్.కె బుజ్జి మేస్త్రి కొమ్మినేని సీతారాములు, బత్తినేని రాంబాబు తదితరులు సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఉన్నారు.



## బాధితురాలికుటుంబానికి ఆర్థిక సాయం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపలగూడెం గ్రామంలో గుంటి నర్సమ్మ రాత్రి పడుకున్న తానే అనుకోకుండా అకస్మాత్తుగా నిద్రలోనే మరణించడం జరిగింది.ఈ విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా ముదిరాజ్ సంఘం సభ్యులు తెలుసుకోనీ వారి కుటుంబానికి అంతక్రియల నిమిత్తం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. చాప లగూడెం గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య,ముదిరాజ్ సంఘం సభ్యులు గండి సిద్దయ్య,పేర్కంపల్లి మొగులయ్య,గుంటిసాయప్ప, వెంకప్ప,బిచ్చయ్య,చిట్టెల రాములు,కొండా జనేయులు,మల్లేష్,కృష్ణయ్య, యాదయ్య ఉన్నారు.



## మునిస్వామి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

మిత్రుడు వినోద్ సమక్షంలో ఆర్థిక సాయం చేసిన తోటి విద్యార్థులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 6 (ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బి. మునిస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించుకున్న బి.మునిస్వామి చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదివిన 2007-08 బ్యాచ్కు చెందిన తోటి స్నేహితులు ఆదివారం రూ. 50 వేల పై చిలుకు సేకరించి ఆర్థిక సహాయాన్ని మునిస్వామి కుటుంబానికి ఆదివారం అందజేశారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ తిరుమల్, వెంకటేష్, బి.తిమ్మప్ప, లక్ష్మన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

కుల్కచర్లలో ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన పలువురు ముఖ్య నాయకులు

మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని చిన్నగెట్ ప్రధాన చౌరస్తాలో మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ స్థానిక,మండల యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పలువురు దళిత ముఖ్య నాయకులు మాట్లాడుతూ జనం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖుడు,స్వాతంత్ర్య సమరయోధుడు,తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.తర్వాత బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వతంత్ర సమరయోధులుగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావానికి విశేష సేవలందిచాడని కొనియాడారు.సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం,కుల,మత రహిత సమాజం కోసం అలుపెరుగని కృషి చేశారని అన్నారు.అదేవిధంగా దేశంలో సామాజిక న్యాయ సాధనకు ఎంతో కృషి చేసాడని కొనియాడారు.సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం ముఖ్య నాయకులు,సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర వాస్తవ్యులు అందరికీ సుపరిచితులు.. మధిర హెచ్పీ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత శ్రీమతి దోసపాటి కళ్యాణి కుమారుడు దోసపాటి ఉజ్వల్(యూ ఎస్) పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు మరియు హెచ్.పీ గ్యాస్ సిబ్బంది.. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న దోసపాటి ఉజ్వల్ కి అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్ నిత్య అన్నదాత శ్రీమతి కళ్యాణి కి మరియు మధిర హెచ్పీ గ్యాస్ సిబ్బందికీ ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు..ఆర్ కె ఫౌండేషన్.7702649709.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ అందించిన ఏ ఎం సి డైరెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మాత్యు లు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మంజూరైన మధిర మండల పరిధిలో గల తొండల గోపవరం పంచాయతీ కి చెందిన లబ్ధిదారులకు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ షేక్ కన్నాం సాహెబ్ నరేడ్ల వెంకటరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు లు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ని ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సొంతింటి కల కోసం ఎదురుచూసినా టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు మొండి చేయి చూపగా గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు అప్పటి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్తంగా 1360 కిలోమీటర్లు పాదయాత్రలో హామీలలో భాగంగా ఇందిరమ్మ ఇల్లుని ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని వాగ్దానం మేరకు మాట నిలబెట్టుకుంటూ మధిర నియోజకవర్గంలో పండగ వాతావరణాన్ని కల్పించే విధంగా మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందని నిజంగా పేదల పక్షపాతిగా ఇందిరమ్మ కల సహకారం చేసిన భట్టి విక్రమార్క కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## 36 అడుగుల హనుమాన్ విగ్రహ స్థాపనకు భూమి పూజ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 6,





రామచంద్రపురం మండలంలోని బిహెచ్ఎల్ ఓల్డ్ ఎం.ఐ.జి లోని రామాలయం టెంపుల్ తొలి ఏకాదశి సందర్భంగా, గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే టెంపుల్ లో 36 అడుగుల హనుమాన్ విగ్రహం ప్రతిష్టించడానికి భూమి పూజ నిర్వహించారు, అభయ ఆంజనేయస్వామి విగ్రహానికి దాతలు ఎవరైనా ఉంటే కమిటీ వారి సంప్రదించి విరాళాలు అందించవలసిందిగా ఆలయ కమిటీ కోరినారు, ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు పోతురాజు సురేందర్ 51116/-రూ విరాళంగా స్వామివారికి సమర్పించారు, అలాగే ప్రసాద్ 50వేల రూపాయల చెక్కును ఆలయ కమిటీ వారికి అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ భీమిరెడ్డి, టీవీ రావు, సత్యనారాయణ, వెల్డింగ్ శ్రీనివాస్,శిఖండి శ్రీనివాస్, టి శ్రీనివాస్, తదితరువి కార్యక్రమంలో పాల్గొన్నారు,

## టీపొడి తో విష్ణుమూర్తి చిత్రం వేసి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన రామకోటి సంస్థ

ప్రజా గొంతుక గజ్వేల్




తొలి ఏకాదశి పండుగను పుష్కరించుకొని విష్ణుమూర్తి చిత్రాన్ని టీపొడిని ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాలకడలిలో శేషాపాన్పు పై శ్రీమన్నారాయణుడు యోగనిద్రలో జారుకునే ఆషాడ తొలి శుద్ధ ఏకాదశినే తొలి ఏకాదశి లేదా శయనైక ఏకాదశి అంటామన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 07 జూలై 2025

# జూలై 23న సిపిఐ మూడవ మహాసభలనువిజయవంతం చేయండి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 6 (ప్రజా గొంతుక):



సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కామ్రేడ్ ఎలుకూరు గుంటన్నగారి రంగన్నఎల్కూర్ గ్రామంలో సిపిఐ గ్రామ నూతన కమిటీ ఎన్నిక అలాగేకాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తెచ్చిన భూభారతి చట్టంలో ముత్తాతల కాలం నుండి నోటి మాటలకు కొన్న ఆస్తులను ఎద్దుల కల్లాల దొడ్లను ఎవరైతే ఎద్దుల కల్లాల దొడ్లను ఇతర ఆస్తులను అనుభవిస్తున్నారో దున్నేవాడిదే భూమి అనే మాట ప్రకారమే ప్రజలకు రైతులకు న్యాయం చేయాలని అదేవిధంగా ఆన్లైన్లో వాళ్ల పేర్లను వెంటనే నమోదు చేయాలని ప్రభుత్వాన్ని సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాంఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యుడు ఎల్కూర్ రంగన్న మాట్లాడుతూ.. ఈ సమాజంలో ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే పార్టీ ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమే అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గత వందేళ్లుగా ప్రజల కోసం ఎన్నో వెలకట్టలేని పోరాటాలు త్యాగాలు చేసింది.ఇంకా మునుముందు భవిష్యత్తులో కూడా ఈ సమాజం కోసం పీడిత తాడిత ప్రజల కోసం సమ సమాజ నిర్మాణం కోసం ప్రజలకు ఎదురయ్యే సమస్యల పైన నిరంతరం పోరాటం చేయడానికి ఎల్లవేళల సిద్ధంగా ఉంది అలాగే ఖచ్చితమైన పోరాటాలు చేస్తుందని చెప్పి ఈ సందర్భంగాఆయనతెలియజేశారు.ఎల్కూర్ భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ కార్యదర్శిగా ఎర్ర తిమ్మన్న గారి లక్ష్మన్న. సహాయ కార్యదర్శిగా గొంగడి గారి వెంకటేష్. కమిటీ సభ్యులుగా నుల్క వెంకటేష్ రాజు. పవన్. మల్దకల్. తిమ్మప్ప. ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రతి గ్రామంలో ఆదరణ పొందే రోజులు వస్తున్నాయని జిల్లా సమితి సభ్యుడు ఎల్కూర్ రంగన్న కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తూఎల్కూర్ గ్రామంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి

జూలై 6 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:





డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలతో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ముందుగ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే విద్యార్థి దశలోనే కులవివక్షతను కుల రక్కసిని ఎదుర్కోవడం జరిగినది అనంతరం అంచలంచలుగా భారత రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర రాజకీయాలలో అనేకమార్లు మంత్రి పదవులు అనుభవించి మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకోవడం జరిగినది మరియు ఉప ప్రధాని అయ్యారు దేశ ప్రధానమంత్రి కి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఎస్సీ సామాజిక వర్గం అనే పదం అడ్డు రావడం వల్ల ప్రధానమంత్రి కాలేకపోయారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొడ్డుప్రణయ్ కుమార్ మాదిగ, బొడ్డు కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు, కూనూర్ రాజు మాజీ సర్పంచ్, మాచర్ల రవి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కొలిపాక రమేష్ మాజీ సర్పంచ్,పుట్ట ప్రణయ్, నక్క సుమన్, బొడ్డు కిరణ్, కొట్టె భాస్కర్, నక్క పవన్, మాచెర్ల శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 6 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా,గద్వాల నియోజకవర్గం,గద్వాల మండలం,జిల్లెడబండ గ్రామం నందు జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో నిజం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా భూమికోసం,భుక్తి కోసం,ప్రజల విముక్తి కోసం పోరాడి అమరుడైన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు, మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో పేద కుటుంబంలో జన్మించిన పండుగ సాయన్న తన చిన్నతనం నుండే పేదరికంలో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చడం కోసం అక్రమార్కుల అక్రమ సొమ్మును దోచి పేద ప్రజలకు పంచిన మహా యోధుడని,150 సంవత్సరాల క్రితమే సమ సమాజం గురించి ఆలోచించి అమలు పరచిన మహావ్యక్తి అని, పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని,ప్రభుత్వము పండుగ సాయన్న జయంతి,వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గద్వాలతాలూకా అధ్యక్షులు ఎన్టీఆర్ జగదీష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్నర్సింహులు,గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు, జిల్లెడ బండ,మాజీ సర్పంచ్ మద్దిలేటి,కె.కె. భాయి,చాపల చిన్న,గుడిపాడు రమేష్,గద్వాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి డబ్బులేటి నరసింహులు,గద్వాల పట్టణ యువజన అధ్యక్షులురఘుటిఎంఆర్,పరుశరాముడు,రవి,రాము,చిన్నహనుమంతు,ముదిరాజ్నాయకులుత దితరులుపాల్గొన్నారు.



# బాబు జగ్గీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలలి..

వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించిన...కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 6 (ప్రజా గొంతుక):

ఆయన రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శవంతం అఖండ భారతదేశానికి తొలి దళిత ఉపప్రధాని,సంఘసంస్కర్త ప్రముఖ స్వాతంత్ర యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగాజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ ఆదేశానుసారం ఆ మహానీయుడికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు సంఘ సమస్కర్త సమతావధి ప్రజా నాయకుడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,శెట్టిఆత్మకూరులక్ష్మణ్,ఎల్లప్ప,జమ్మిచేడు సురేష్,టిఎన్ఆర్ జగదీష్, తిమోతి, పటేల్ శ్రీనివాసులు,పాతపాలెం ఆనంద్ గౌడ్, మ్యదం రామకృష్ణ, ఇసుక పరుశరాముడు, నంబర్ నర్సింహులు,ఇమ్మనేయిల్, చేపల చిన్న,చిన్ని నాగరాజు,బంగి నవీన్,కృష్ణయ్య యాదవ్,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



# జీవో నెంబర్ 20082 వెంటనే రద్దు చేయాలి.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూలై 06:

ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శివంపేట స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు మోడీని,మోడీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. మరోవైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు టైమును గంట నుండి అరగంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు.కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల్ని హరించే నాలుగు లేబర్ రద్దు చేయాలని ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏ. మహేందర్ రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.



# తోమాలపల్లిలో పీర్ల పండుగ

ప్రజా గొంతుక పెబ్బేరు:% పెబ్బేరు మండలం తోమాల పల్లి గ్రామం లో పీర్లను ప్రత్యేక పూలమాలలు వేసి జరపడం జరిగింది ఘనంగా పీర్ల పండుగ చేసుకోవడం జరిగింది.





# గద్వాల ఎమ్మెల్యే ని సన్మానించిన 3వ వార్డ్ మాజీ కౌన్సిలర్, నాయకులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 6 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గద్వాల టౌన్ 3వ వార్డ్ మాజీ కౌన్సిలర్ గీత భర్త నాగులు యాదవ్, మరియు 30వ వార్డ్ నాయకులు జనార్ధన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి పూడూరు కృష్ణ,శ్రీను ముదిరాజ్, బంగి సుదర్శన్ మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు నాయకులు నాగేంద్ర యాదవ్, కొత్త గణేష్ నాయకులు కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.



# మునిస్వామికుటుంబానికిఅండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

మిత్రుడు వినోద్ సమక్షంలో ఆర్థిక సాయం చేసిన తోటి విద్యార్థులు
ప్రజా గొంతుక ప్రతినిధి /జూలై 6 (మల్దకల్)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బి. మునిస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించుకున్న బి.మునిస్వామి చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదివిన 2007-08 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు ఆదివారం రూ. 50 వేల పై చిలుకు సేకరించి ఆర్థిక సహాయాన్ని మునిస్వామి కుటుంబానికి ఆదివారం అందజేశారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ తిరుమల్, వెంకటేష్, బి.తిమ్మప్ప, లక్ష్మన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం 07 జూలై 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సనాతన ధర్మంలో గురువుకు మహోన్నత స్థానం

విశ్వగురువు భారత్  ఆర్.ఎస్.ఎస్. ధ్యేయం ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 6

శ్రీ గురుపూజ ఉత్సవాలలో ఆర్.ఎస్.ఎస్ వక్తల ఉద్ఘాటన







సనాతన ధర్మంలో గురువుకు మహోన్నత స్థానం ఉన్నదని రాయికల్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరీంనగర్ విభాగ్ సహకార్యవాహ్ రంగస్వామి జీ, రామాజీపేట్, భూపతిపూర్ లో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ వేముల రాంరెడ్డి జీ, మహితాపూర్ లో జిల్లా సహకార్యవాహ్ సాయి మధుకర్ జీ, చెర్లకొండాపూర్, మూటపెల్లి లో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్ లు ఉద్ఘాటించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ గురుపూజ ఉత్సవాలలో వారు మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలపడము ఆర్.ఎస్.ఎస్ లక్ష్యమని, నిత్య శాఖల ద్వారా సంఘం జాతీయ భావాలు కలిగి ఉన్నతమైన వ్యక్తుల నిర్మాణం చేస్తుందని అన్నారు. సంఘం ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని, అనాదిగా వస్తున్న గురుపరంపర విశిష్టతలను తెలియజేశారు. హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా సంఘం పని చేస్తుందని అన్నారు. సంఘం శతజయంతి ఉత్సవాల సందర్భంగా పంచపరివర్తన్ లో కులాలను, రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజం సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ కలిగివుండాలని, ఆదర్శవంతమైన జీవితంతో సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ఆచరింపజేయాలని, అంతర్గత దేశ ద్రోహుల ద్వారా పెను ప్రమాదం సంభవించవచ్చని, స్వయం సేవకుల, హిందూ సమాజం సంఘటిత శక్తి ద్వారా హైందవ ధర్మం నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తురగ రాజిరెడ్డి, రాంగోపాల్, తిరుపతి రావు, వేణు రావు, బోడ్గం మోహన్ జీ, జితేందర్ రెడ్డి, తోపారపు రవీందర్, వీరబత్తిని శంకర్, మామిడాల లక్ష్మీనారాయణ, గన్నవరం గంగాధర్, అశోక్ జీ, పందిరి లక్ష్మీనర్సయ్య, కుర్ర శ్రీనివాస్, అంబల్ల శివ, సంకోజి మహేష్ బాబు, ముత్యం రెడ్డి, జక్కుల చంద్రశేఖర్, మర్యాద సత్యనారాయణ, దేవుని నారాయణ, చింత రాజేశ్, మహిపాల్ రెడ్డి, కోల శంకర్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# దీప దీప నైవేద్యం అర్చక సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చక్రవర్తి

ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై 6(మల్దకల్)

ఈరోజు  మల్దకల్ మండలం లోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జోగులాంబ గద్వాల జిల్లా గౌరవనీయులు చక్రవర్తి ఆచార్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశములో గట్టు, మల్దకల్,గద్వాల,రాజోలి,మానవపడు,మరియు తదితర మండలాల సమైక్య అర్చకులు  అందరూ సమావేశములో పాల్గొని అర్చకులకు రావలసిన నాలుగు నెలల జీతాల సమస్యలపై చర్చించారు. తదనంతరం 14,15,16, తేదీలలో రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మగారి అధ్వర్యయంలో హైదరాబాద్ పట్టణం నందు యాగం చేయదలచారు. వారి ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో అర్చక సమాఖ్య సమావేశం మల్దకల్ తిమ్మప్ప స్వామి దేవాలయం లో సమావేశం  నిర్వహించడం జరిగినది , గద్వాల జోగులాంబ జిల్లాలో ఉన్నటువంటి అర్చకులు అందరూ పై తెలిపిన తేదీలలో హైదరాబాద్ పట్టణం నందు జరగబోయే యాగాలలో అందరు పాల్గొని మద్దతు తెలపాలని ఆయన కోరారు.డిడిఎన్ఎస్ ధూపదీప నైవేద్య సెలెక్ట్ కమిటీమెంబర్ గా జిల్లా అధ్యక్షులు చక్రవర్తి గారిని నియమించినందుకు జిల్లా అర్చకులు అందరూ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమములో మల్దకల్ మండల అధ్యక్షులు బాబురావు గారు, శ్రావణ్ గారు,గట్టు మండల అర్చకులు మల్దకల్ అర్చకులు,  వివిధ మండలాల అధ్యక్షులు మరియు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ హక్కుల పరిరక్షణ కోసం ఆవాజ్ చైతన్య యాత్ర...

గట్టు మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్న అవాజ్ కమిటీ నాయకులు,



జోగులాంబగద్వాలజిల్లా గట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు  అతికూర్ రహ్మాన్ మాట్లాడుతూ దేశంలో నానాటికి మైనార్టీల హక్కులు హరించబడుతున్నాయని, మైనార్టీల హక్కుల్ని పరిరక్షించడం కోసం ఆవాజ్ కమిటీ పని చేస్తున్నదని పేదరికంలో, నిరుద్యోగంలో ఉపాధి అవకాశం లేక అల్లాడిపోతున్న మైనార్టీలు మత విద్వేషాల కారణంగా నలిగిపోతున్నారని ఒకవైపు పేదరికం మరొకవైపు అబద్ధత మరొకవైపు రక్షణ కరువైందని అన్నారు. మైనార్టీల కోసం వారి అభివృద్ధి కోసం సమాజంలో వారి భాగస్వామ్యం కోసం ప్రభుత్వాలు అందించే పథకాలలో వారి వాటా కోసం పోరాడవలసిన అవసరం ఉందని, చైతన్యం లేని మైనార్టీలు ఎవరికి వారు గానే ఉంటున్నారని వారిని ఐక్యం చేసి చైతన్యం చేసి సమాజంలో వారి పాత్రను పెంచి పోషించడానికి ఆవాజ్ కమిటీ నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగా ఈ నెల 13, 14 తేదీల్లో  గద్వాలలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర మూడవ మహాసభల్ని ఘనంగా జరుపబోతున్నారని జూలై 13 తారీఖున ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధి ప్రతినిధుల సభ ఉంటుందని, 14 వ తారీఖున ర్యాలీ, బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు మాట్లాడుతూ సమాజంలో మత సామరస్యాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిమీద ఉందని, మతాలు, మానవత్వంతో మెలగాలని మతవిద్వేషాలని, రెచ్చగొట్టే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వీరితో సమాజంలో మత విద్వేషాలు రగిలి మతసామరస్యం దెబ్బతినే పరిస్థితి ఉందని లౌకికవాదులు, ప్రజాస్వామికవాదులు రాజ్యాంగ విలువల్ని కాపాడుకోవడానికి రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి కృషి చేయాలని అందరి హక్కులు రాజ్యాంగ పరిధిలోనే ఉంటాయని, రాజ్యాంగ పరిధిలోనే రక్షించుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. కాబట్టి మైనార్టీ సోదరులు ఏకమై 13వ తారీకున జరిగే ప్రతినిధుల సభను 14 వ తారీకు జరిగే ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని, జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, హక్కుల సంఘాలు, ప్రజాస్వామికవాదులు, అఖిలపక్షము సంపూర్ణంగా మద్దతునిస్తుందని వారి హక్కుల పట్ల, వారి బాధ్యతల పట్ల, వారి సంరక్షణ పట్ల సహకరిస్తూ అందరి పేదల హక్కుల్ని కాపాడుతుందని అన్నారు. ఈరోజు గట్టు మండలంలోని అనేక గ్రామాలలో మైనార్టీల గ్రామాల సదస్సులు నిర్వహిస్తూ కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. మాచర్ల, బల్గెర, ఇందువాసి, బోయిలగూడెం, గట్టు, గొర్లఖాన్ దొడ్డి తదితర గ్రామాల్లో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో  ఆర్గనైజింగ్ సెక్రటరి ముహమ్మద్ రహమ తుల్లా, యూనుస్, రఫీ, గట్టు మండల అన్ని పార్టీల నాయకులు అలీ,  గౌస్, మహబూబ్, మొహమ్మద్ బాబా, ఎండీ.హాసన్ సాబ్, ఇమామ్ సాబ్, రియాజ్, ఖాసిం, మౌల అలీ తదిరులు పాల్గోన్నారు.



# ఘనంగా తొలి ఏకాదశి పండుగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తొలి ఏకాదశి సందర్భంగా లొద్ది పుణ్యక్షేత్రాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించారు. లొద్ది మల్లయ్య స్వామి దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

# నరకప్రాయంగా మారిన రహదారి

ప్రజా గొంతుక న్యూస్ జులై 6/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కార్పొరేషన్ పరిధిలోని రామవరం గోధుమ వాగుపై ఉన్న రహదారి ప్రస్తుతం స్థానికులకు నరకప్రాయంగా మారింది. ఈ కీలకమైన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు, చిన్నపాటి వర్షానికే చెరువును తలపించేలా నీటితో నిండిపోతున్నాయి. ఇది నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి కావడంతో, పాదాచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.నరకప్రాయంగా మారిన రహదారికొత్తగూడెం నగరంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ రహదారి దుస్థితి గత కొన్ని సంవత్సరాలుగా మారడం లేదు. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోవడం వల్ల వాటి లోతు అంచనా వేయడం కష్టంగా మారుతోంది. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు తరచుగా పడిపోతున్నారు. ఆటోలు, కార్లు కూడా గుంతల్లో ఇరుక్కుని ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ రహదారి గుండా వెళ్లే వారికి ఇది ప్రాణసంకటంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహంఈ రహదారి దుస్థితిపై స్థానికులు అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని చెబుతున్నారు. “గత కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారిని పట్టించుకునే నాథుడే లేడు” అని స్థానిక వ్యాపారి ఒకరు వాపోయారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యను విస్మరించడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. వర్షం పడిన ప్రతిసారీ ఈ రహదారి గుండా వెళ్లాలంటే భయమేస్తోందని, అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఆశలుఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి, తక్షణమే ఈ రహదారి మరమ్మత్తు పనులు చేపట్టి ప్రజల కష్టాలను తీరుస్తారని స్థానికులు ఆశిస్తున్నారు. సురక్షితమైన, ప్రయాణానికి అనుకూలమైన రహదారిని పునరుద్ధరించడం ద్వారా ప్రజల దైనందిన జీవితం సులభతరం అవుతుందని వారు వేడుకుంటున్నారు.



# సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డిఅన్నారు.ఆదివారం మధిర రిక్రిడేషన్ క్లబ్ లో సిపిఐ మధిర మండల 18వ మహాసభ పెరుమాళ్ళపల్లి  ప్రకాష్ రావు అధ్యక్షతన జరిగింది.మహాసభ  ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో  నల్లబోతు రత్తమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో  జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలో రోజురోజుకు ఆర్థిక సమానతలు పెరిగిపోతున్నాయని,కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని  మండిపడ్డారు. బీజేపీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమార్చుతున్నట్లు ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని నిత్యవసర సరుకుల ధరలను ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు విద్య, వైద్యం మరింత మెరుగుపడాలన్నారు.ప్రజా బాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ  రవిబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి సిపిఐ జిల్లా కార్యదర్శి  ఏపూరి రవీందర్  తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు చావా మురళీకృష్ణ ఎంఏ రహీం మడపల్లి లక్ష్మణ్  జల్లా బ్రహ్మం పరుచూరి రాము సిపిఐ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 6 – హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు – గాంధీ చౌక్ లో  కేక్ కటింగ్ కార్యక్రమం – ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి





రాయికల్ పట్టణంలోని జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలు , అష్టైశ్వర్యాలతో ప్రజా సేవలో ఉండాలి అని ఆకాంక్షించారు అనంతరం గాంధీ చౌక్ వద్ద భారీగా చేరిన అయన అభిమానులు కాంగ్రెస్ మద్దతు దారులు అయన చిత్ర పట్టం ముందు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం కోల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవ్వరు ఎక్కడికి పిలిచినా వచ్చి అండగా నిలిచినా ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల జ్యోతి అయినా డాక్టర్ అనేక సేవ చేసిన అయన ఎమ్మెల్యే రెండు పర్యాయాలు ప్రజల మద్దతుతో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని ,మాజీ పురపాలక సంఘం చైర్మన్ మోర హనుమద్లు మాట్లాడుతు ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుక రాయికల్ మండల ప్రజలందరికీ గొప్ప సువర్ణ అవకాశంగా భావిస్తున్నామని అయన గూర్చి చెప్పాలంటే ముందు సామాజికంగా కంటి వైద్య నిపుణులుగా  యాభై వేలకు పైగా ఆపరేషన్ లు చేసిన గొప్ప వ్యక్తి ,వివిధరకాల దివ్యాంగులకు అనేక ఉపకరణాలను అందించిన అటువంటి వ్యక్తి ,ఎక్కడ ఏ సామజిక కార్యక్రమం జరిగిన పిలిచినా వెంటనే వచ్చి నాయకులని సామజిక సేవకులుగా ఉన్న వారిని ప్రజలు పిలిస్తే వచ్చారు కానీ  రాజకీయాలను కోరుకోలేదు, ప్రజలు కోసం రాజకీయం లోకి వచ్చి అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పదివి ఉన్నప్పుడు గాని పదివి లేనప్పుడు గాని  నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ అయన దగ్గర ఎప్పుడు వెళ్లిన అభివృద్ధి గురించి మాట్లాడతారని ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయని తెలుసుకొని వాటి పరిస్కారం అభివృద్ధి గూర్చి మాత్రమే పాటుపడాలని చెప్పే మహనీయులు డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా  వారు వారి కుటుంబం ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో కలగాలి అని అయన అన్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు  పండ్లు పంపిణి చేశారు ఈ  కార్య క్రమమంలో కొండపల్లి రవీందర్ రావు ,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి ,మాజీ పురపాలక వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి బెజ్జంకి మోహన్ రవిందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ లు సుదర్శన్ ,బత్తిని రాజేశం ,జక్కుల చంద్రశేఖర్ అనుపురం శ్రీనివాస్ గౌడ్ ,ముత్తన్న ,నాయకులూ నర్సయ్య ,జనగోపి ,దొబ్బెలా వేణు ఇర్ఫాన్ ,సమల్ల వేణు,తిరుపతి గౌడ్ మహేందర్ బాబు ,మర్రిపల్లి శ్రీనివాస్ ,అచ్చుత్య రావు పళ్ళికొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# 31మంది మందుబాబులకు జైలు శిక్ష

–వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 31మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని,పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు.తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది.ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని.అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి.ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని.వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నెల 28 వ తేది నిన్నటి రోజు వరకు వారం  ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 376 కేసులు నమోదు కాగా,ఇందులో 31 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ  కోర్టు తీర్పు ఇవ్వగా,3లక్షల 83వేల రూపాయలు వాహనదారులపై ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.నమోదైన కేసుల్లో అత్యధికంగా  హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 138 కేసులు నమోదు కాగా ఇందులో 10 మందికి జైలు శిక్ష పడగా,96వేల ఎనిమిది వందల రూపాయల్లో వాహనదారులు కోర్టు లో జరిమానా చెల్లించారు.ఇదే రీతిలో వరంగల్ పరిధిలో 134కేసులో 15మంది కి జైలు శిక్ష,1లక్ష 77వేల ఒక వంద రూపాయల జరిమానా,కాజీపేట పరిధిలో మొత్తం 104 కేసులు నమోదు కాగా ఇందులో  అరుగురికి జైలు శిక్ష పడగా,మిగితా కేసుల్లో మొత్తం ఒక లక్ష 9వేల వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని,మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు అంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని.ఇకన్నైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని.వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పీర్ల పండగ పదవ రోజు సందర్భంగా రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ సేవా కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




పీర్ల పండగ చివరి రోజు సందర్భంగా, రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేకంగా పానకం తయారుచేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యూనియన్ తరఫున ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది. భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ యూనియన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.మీడియా ఇంచార్జ్ అన్వర్ ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి చేర్చే బాధ్యతను చేపట్టారు. యూనియన్ సమష్టిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు “పీర్ల పండగ భక్తుల కోసం మాత్రమే కాదు, మానవ సేవలో భాగంగా ప్రతి సంవత్సరం ఈ విధమైన కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామని” తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు కాజమీయా, గౌరవ సలహాదారులు ముస్తాక్ మరియు శ్రీనివాసచారి, అలాగే బురాన్ చందు టిఫిన్ సెంటర్ యజమాని షాపూద్దీన్,ఇతర ముఖ్య సభ్యులుగా ఉపాధ్యక్షులు ఉస్మాన్, కోశాధికారి అఖిల్, శివ, ప్రధాన కార్యదర్శి శంకర్, జహంగీర్, హరసింగ్, అక్బర్, అశోక్, కాజా, చందు, నిరంజన్, లక్ష్మయ్య, శివ, అజ్జు, షౌకత్ తదితరులు ఉన్నారు.

# శ్రీశైలంఉత్తరద్వారంగావెలిసినశ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం ఉత్తర ద్వారంగా వెలిసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో ఇవాళ ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తన సతీమణి, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధతో కలిసి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాస్ రావు, పాలక మండలి సభ్యులు వారిని ఘనంగా స్వాగతించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందించి దంపతులకు ఆశీర్వాదం కలిగించారు. ఈ పూజా కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్,పలువురు స్థానిక నాయకులు, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. భక్తుల సందర్శనకు మరింత ఆధ్యాత్మికతను అందించే విధంగా ఆలయ నిర్వాహకులు పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# సూర్య క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్.

ప్రజా  గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జులై 6,



పటాన్‌చెరు పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అకాడమీ వ్యవస్థాపకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి. క్రీడలు విద్యార్థులలో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. ఈ తరహా అకాడమీలు వారికి ఉత్తేజాన్ని కలిగిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ప్రపంచస్థాయి సదుపాయాలు ఏర్పడటం అభినందనీయం. భవిష్యత్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లు ఇక్కడి నుంచే రావాలని ఆశిస్తున్నాను, అని తెలిపారు.అకాడమీ నిర్వాహకులు మాట్లాడుతూ, బాలబాలికలకు ప్రొఫెషనల్ స్థాయిలో క్రికెట్ శిక్షణ అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, దీనికోసం ప్రఖ్యాత కోచ్‌లు మరియు ఆధునిక సదుపాయాలతో ఈ అకాడమీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో  డి పి ఎస్  చైర్మన్ భీమ్ సేన్ , పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ వినాయక్ రెడ్డి , మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి , మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ గౌడ్ , డాక్టర్ రాజ్ కుమార్ , ప్రణయ్ , పవన్ , దుబెయి , శ్రీనివాస్, రాజు , సూర్య , తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# కోప్పోలు లో తొలి ఏకాదశి వేడుకలు..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.



తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలం లోని కొప్పోలు లో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అభిషేకాలు నిర్వహించారు ప్రజలు భజనలు చేశారు,అర్చకులు అన్నేపర్తి శివాజీ శర్మ, అనేపర్తి రవి చైతన్య శర్మ భక్తులకి తీర్థ ప్రసాద వితరణ చేశారు కోప్పోలు తో పాటు వివిధా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# తండ్రి జ్ఞాపకార్థం సిమెంట్ కుర్చీలు అందజేసినఆనంద్ గుప్త

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 06:





మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామ వాస్తవ్యులు మొగుడంపల్లి ఆనంద్ గుప్తా వారి యొక్క తండ్రి గారి జ్ఞాపకార్థం మొగుడంపల్లి పండరి పేరు మీదుగా గ్రామంలో సొంత ఖర్చులతో 77 వేల రూపాయల విలువ గల 32 సిమెంట్ కుర్చీలను గ్రామంలోని హనుమాన్ల గుడి, గాంధీ బొమ్మ,రేషన్ షాపు, పోచమ్మ తల్లి గుడి, వైకుంఠధామంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్తులు మొగుడంపల్లి ఆనంద్ గుప్తా కు ధన్యవాదాలు తెలిపారు.

# తొలి ఏకాదశి పూజలో పాల్గొన్న గోపాల్ రెడ్డి .

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు



తొలిఏకాదశి పర్వదిన సందర్భంగా నాగార్జున సాగర్ శివాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మండలం లోని పాశంవారిగూడం గ్రామానికి చెందిన పాశం గోపాల్ రెడ్డి  కృష్ణ నదిలో స్నానం ఆచరించి ప్రత్యక పూజలు చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలందరుఆరోగ్యంగా ఉండాలని మొక్కినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాశంవారిగూడం మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## డాక్టర్ స్వామి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి నివాళులు అర్పించిన.

-భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 6 (ప్రజా గొంతుక ):

విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగానేడు డికె. బంగ్లా లో బిజెపి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ మాట్లాడుతూ.ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదని, ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగిందని తెలిపారు. గొప్ప జాతీయవాద నాయకుడు, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను స్మరించుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు , జిల్లా ఉపాధ్యక్షుడు రజక నర్సింలు ,జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారికిరణ్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీవాల కృష్ణ, మోహన్ రెడ్డి,వాసు,అశోక్,నరసింహ గౌడ్,రాజు తదితరులు ఉన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు ఏలే చంద్రశేఖర్
వలిగొండ.జులై 6 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని గోకారం గ్రామంలో ఆదివారం బిజెపి నాయకులు ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఏలే చంద్రశేఖర్ మాట్లాడుతూ... సమైక్య భారతావని కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు శ్యాంప్రసాద్ అని కొనియాడారు. పార్టీ శ్రేణులు అందరూ వారి ఆశ సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాసాల లోఘనంగాపస్క పండగ

ప్రజా గొంతుక (హత్నూర జులై 06)



పిసంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల దక్షిణ ఇండియా సంఘం (సిఎస్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా పస్కా పండుగ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘస్తులు అందరూ కలిసి చర్చి నుండి గ్రామ శివారులో గల పచ్చని పొలాలకు అందరూ కలిసి నూతన వస్త్రాలు ధరించి పిల్లలు పెద్దలు ఘనంగా పస్కా పండుగను ఆచరించారు. ఈ సందర్భంగా రేవ బి కాంతారావు, రెవ అమృత రావు, గురువులు మాట్లాడుతూ ఐగుప్తు దేశంలో ఇశ్రాయేలీయులు బానిసత్వంలో ఉన్నప్పుడు దేవుడు మరణాన్ని తప్పించడానికి మస్కాను ఏర్పాటు చేసిండు గొర్రె నైనా మేకనైన బలిదానం చేసి దాన్ని వండుకొని కుటుంబాల వారిగా తినాలని దాని రక్తం గృహపకరణాలకు గుర్తులుగా ఏర్పాటు చేసి పస్కా పండుగను ఆచరించాలని వాక్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్టరేట్ స్టువర్డ్ రోడ్డె లక్ష్మయ్య, పాస్టరేట్ కమిటీ పాముల భాస్కర్, నాయకోటి ప్రభాకర్, సంఘ పెద్దలు సామేల్, సంజీవరావు, వివేకానంద సాగర్, భాస్కర్, సుభాష్, అలెగ్జాండర్, సుధాకర్, గిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కోటపల్లి లో ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్







మంచిర్యాల జిల్లా ఆదివారం కోటపల్లి కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మండల కేంద్రం లోని సివిల్ సప్లై గోదాం లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ .కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో ఆర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినారు మంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా కోటపల్లి మండల కేంద్రానికి రావడంతో ఘనస్వాగతం పలికిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అనినేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మార్నింగ్ వాక్ లో అన్ని సమస్యలు తెలుసుకొని పూర్తి చేస్తున్నాను మండలంలోని ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగింది ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం సంతోషంగా ఉంది అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక అందజేయడం జరుగుతుంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నాముఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా నిధులు మంజూరు చేయడం జరుగుతుంది 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల నిధులతో రైతు భరోసా ఇచ్చాంరైతుల ఖాతాల్లో టింగ్ టింగ్ అని డబ్బులు జమ కావడం జరిగింది.నేను మైనింగ్ శాఖ మంత్రి గా ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి అక్రమ ఇసుక పైన ఉక్కు పాదం మోపడం జరిగింది చెన్నూర్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఇసుక మాఫియా లేకుండా చర్యలు తీసుకోవాలి. అక్రమ మైనింగ్ కి పాల్పడితే ఎవరిని ఊపేక్షించేది లేదు.కావాలనే ప్రతి పక్ష నాయకులు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని దుష్ప్రచారం చేస్తున్నారు.ఇలాంటి ఫేక్ వార్తలు,ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వచ్చేవారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టీ పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజా గొంతుక న్యూస్ 06. 07. 2025

మెదక్ జిల్లా వెల్దుర్తి కస్తూరిబా విద్యాలయా లోవిద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబావిద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కస్తూరిబావిద్యాలయంలో విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, పరిసరాల పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. భోజనం తయారీ విధానం నిత్యవసర సరుకులు, వంటగదిని పరిశీలించారు శుభ్రత పాటిస్తూ నాణ్యమైన భోజనం తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ప్రకారం విద్యార్థులకు మెనూ అందిస్తామన్నారు. అన్ని కస్తూరిబావిద్యాలయంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు



## కుల్కచర్ల పోలీసుల సేవలు మరువలేనివి

పుట్టపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసిన దుండగులను 12 రోజుల్లోనే పట్టుకొని రిమాండ్ కు పంపడం గొప్ప విషయం. దళిత సంఘాల ముఖ్య నాయకులు.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పోలీసుల పనితీరును గుర్తించి స్థానిక ఎస్సై రమేష్ బృందానికి మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, దళిత సంఘాల ముఖ్య నాయకులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత సంఘాల ముఖ్య నాయకులు పలువురు మాట్లాడుతూ గత 12 రోజుల కిందట పుట్టపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం జరిగింది.వెంటనే స్థానిక పోలీసులు ఎస్సై రమేష్ కుమార్ బృందం దాడి చేసిన దుండగులను 12 రోజుల్లోనే పట్టుకొని రిమాండ్ కు పంపడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పోలీసుల సేవలు మరువలేనివని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు ముఖ్య నాయకులు, వివిధ దళిత సంఘాల మండలాల ముఖ్య నాయకులు,వివిధ మండలాల దళిత సంఘాలసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

హిందూ ధర్మం, జాతీయవాదానికి ఊపిరిగా నిలిచిన, ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తే బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.నాయకత్వం, సిద్ధాంతపరమైన నిబద్ధతతో యువతకు ఆదర్శంగా నిలిచిన మండికారి బాలాజీ శ్రేయోభివృద్ధికి పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను లొద్ది మల్లన్న స్వామి దేవస్థానంలో శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, అచ్చంపేట టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బీజేపీ జిల్లా నాయకులు రాము యాదవ్, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత యాంటీ రాబిట్ టీకాల కార్యక్రమంలో కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 6,





రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రాబిస్ టీకాలు వేసే కార్యక్రమంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ శ్రీమతి బూరుగడ్డ పుష్ప నగేష్ స్థానిక పశు వైద్యాధికారి డా. వంశీ కృష్ణా రెడ్డి,సిబ్బంది సరిత,రహీం,చందు,వెంకట కృష్ణ,చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం,ముఖ్యంగా రాబిస్ వంటి ప్రమాదకర వ్యాధుల నివారణలో టీకా ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. పెంపుడు కుక్కల యజమానులు తమ పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం ద్వారా సమాజంలో రాబిస్ వ్యాప్తిని నిరోధించవచ్చని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 07 జూలై 2025

# జూలై 9సార్వత్రికసమ్మెను జయప్రదం చేయండి కార్మిక సంఘాల పిలుపు

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి %-% కార్మిక హక్కుల కోసం పోరాడుదాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లేష్ అధ్యక్షతన కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ డివిజన్ కార్యదర్శి పెరుమల గోపాల్, ఐఎన్టియుసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు శివలీల, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జరుపుల శివప్రచండ, రవిలు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ %-% దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని, కనీస వేతనాలను అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, సంఘటిత-అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడడం అవసరమని, కార్మిక హక్కుల కోసం అందరం కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా 26 కోట్లకు పైగా కార్మికులు పాల్గొంటున్నారని, నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మృతుడి కుటుంబానికి బాల్య స్నేహితుల ఆపన్న హస్తం

మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిది // (ఏలూరి, బాలకృష్ణ) జులై:06




సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం సలాకపురం గ్రామానికి చెందిన ఎర్ర సునీల్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు కుమారుడు సైన్ కుమార్ (11) కుమార్తే నిస్సీ (9) ఉన్నారు,ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తన బాల్య స్నేహితులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, పిల్లల చదువుకు భవిష్యత్తులో వారికి అండగా మేము ఉంటామని భరోసాను ఇచ్చారు, ఎర్ర సునీల్ తో మా బాల్య స్నేహం సలాకపురం గ్రామ పాఠశాలలో చిన్నప్పటినుండి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నామని అన్నారు, పదవ తరగతి 2006-2007 స్నేహితులం అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి తలావంతుగా డబ్బులను కలుపుకొని ఆ డబ్బులను సేకరించి మృతుని కుమార్తె అయిన నిస్సి పేరు మీదుగా సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా పోస్ట్ ఆఫీస్ లో(51,700) యాభై ఒక్కవేయి ఏడు వందల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ యొక్క ఖాతా బుక్కుని మృతిని కుటుంబ సభ్యులకి అందజేశారు.ఈ కార్యక్రమంలో మృతుడి తో చిన్నప్పటి నుండి కొన్ని సంవత్సరాలుగా కలిసి మెలిసి ఆనందంగా గడిపిన తన స్నేహితులు పాల్గొన్నారు, అదేవిధంగా వారిలో గడిపే మల్లేషం, వగలబోయిన బాలరాజు, గడిపే బిక్షపతి, వేల్పుల విజయ్ కుమార్, బియ్య రాజు, జంగిటి విజయలక్ష్మి, శ్రీలత, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని ఆర్థిక సాహాయం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసారు.



# మల్దకల్ లో సెంట్రల్ టీమ్ సభ్యుల పర్యటన

ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై 6(మల్దకల్)మల్దకల్ మండలం లో ఈ రోజు సెంట్రల్ టీమ్ సభ్యులు బాలమురళి, రాధిక ఆదివారం ఉపాధి హామీ క్రింద చేపట్టిన 2 పీడర్ ఛానల్ పనులు పరిశీలించారు.అలాగే ప్లాంటేషన్ పనులు చెక్ చేసినారు.మండల మహిళా సమాఖ్య కింద కొత్తగా రెడీ మెడ్ బట్టల షాపు,కారంగిర్నీ, బట్టలకు కాజాలు,గుండీలు కుట్టే మిషన్స్ చూశారు.గ్రామ పంచాయితీకి సెంట్రల్ నిధులు ఏవిదంగా విడుదల అయితున్నవి వాటిని ఎట్లాగ ఖర్చు చేస్తున్నారని,రికార్డ్స్ మెయింటనెన్స్ చూడడం జరిగింది.ఉపాధి హామీ క్రింద టెంపుల్ రోడ్డుకు ఇరువైపులా సీసీ రోడ్డుకు 2 సంవత్సరాలలో ఒక కోటి పది లక్షలు మంజూరి అయినవి.వాటికీ ఇప్పటి వరకు పేమెంట్ ఇంకా రాలేదు అని పి ఆర్ ఏ ఈ బషీర్ చెప్పారు.ముందుగా సెంట్రల్ టీం సభ్యులు శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దర్శించుకొని పూజలు చేశారు.వీరి వెంట వెంట ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,ఎంపీఓ రాజశేఖర్,ఎపిఓ సుజాత,ఏపిఎం నరహరి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు మాబీ,తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శిల సంఘం ఉపాధ్యక్షుడిగా పత్రాల దేవేందర్ గౌడ్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 06:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన పత్రాల దేవేందర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక కావడం జరిగింది. పంచాయతీ సెక్రెటరీ దేవేందర్ గౌడ్ సన్మానించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్ రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించి శివంపేట గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని శివంపేట గ్రామ ప్రజలు, స్నేహితులు, అభిమానులు కోరుకుంటున్నారు.

# ఫలాంబరి దేవిగా దర్శనమిచ్చిన ఏడుపాయల వన దుర్గమ్మ

ప్రజాగొంతుక (పాపన్నపేట జూలై 6)



జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, బండరాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళు ్ళ.. ప్రకృతి ఒడిలో సేదతీరుతున్నామనిపించే అనుభూతి.. ఇది పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం సొంతం ఆషాడ మాసం రెండవ ఆదివారం పురస్కరించుకొని వనదుర్గామాతను ఫలాంబరి దేవి రూపంలో విశేషంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల ఫలాలతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫలాంబరి దేవి రూపంలో అమ్మవారు శోభాయ మానంగా భక్తులను దర్శనమిచ్చారు. తొలి ఏకాదశి పండుగ కావడంతో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వచ్చిన భక్తులు మంజీరా నదీ పాయలు, చెక్ డ్యామ్‌లో పుణ్య స్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనం చేసుకున్నారు.

# ఆందోల్ మైసమ్మ దేవాలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్దంపతులు

,ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని ఆందోల్ మైసమ్మ ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు.ఆంధోల్ మైసమ్మ ఆలయానికి వచ్చిన రాజ గోపాల్ రెడ్డి దంపతులకు వేద ఆశీర్వచనం చేసిన పండితులు ఆందోల్ మైసమ్మ ఆలయంలో 20 వ బోనాలోత్సవ ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆందోల్ మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం సమన్వయ కర్త పబ్బు రాజుగౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మాజీ ఎంపిపి లు వెలగ సుజాత రాజశేఖర్ రెడ్డి , తాడూరి వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, జిల్లా,పట్టణ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా రాయికల్ మండల ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామంలో నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్ గౌరవ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ గౌరవ సలహాదారులు పిప్పోజి మహేందర్ బాబు కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి అనిల్ కుమార్ కాయతి సంజీవ్ జంగిలి నరేష్ ఎదురుగట్ల రవి వట్టిమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



# అమీర్ పేట్ గ్రామంలో.. మొహరం వేడుకలలో పాల్గొన్న సిహెచ్ యాదయ్య

మార్కెట్ కమిటీ మహేశ్వరం మండల్ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో.. సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ... శాంతి, సహనం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని అన్నారు. ముహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని గుర్తుచేసే సందర్భంగా భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. మొహర్రం హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని మొహరం పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది మొహరం పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల్గొనడం జరిగింది అమీర్జాన్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య కి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ , జలలుద్దీన్, హెచ్ పోలీస్ పటేల్, వాజీదో పటేల్,తొంట సంతోష్,దయాకర్, బీర్ల ప్రశాంత్, సిహెచ్ బాలు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# టీవీ ఏసి జేఏసీ నిరవధిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్, (జులై 05)సూర్యాపేట:

టీవీ ఏసి జేఏసీ నిరవధిక సమ్మె గోడ పోస్టర్ ను టీవీ ఏసి జెఎసి సూర్యాపేట జిల్లా చైర్మన్ మేడే మారయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్ల కు అతీతంగా జూలై 14 వ తేదీ నుండి సమ్మెలో పాల్గొనాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మ గౌరవనికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జూలై 14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్తకంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని ఇంతవరకు అతిగతి లేదని ఆక్షేపించారు. ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేసి మా ఇంటిలో దీపం వెలిగిస్తారని లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఎంత వరకైనా సిద్ధమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ చైర్మన్ రెహమాన్, కన్వీనర్ దయాకర్ రెడ్డి, కన్వీనర్ మురహరి, ట్రాన్స్కో బండి నరేష్ గౌడ్, రామారావు, గోపి, సైదులు, సురేందర్, ఫయాజ్, కృష్ణ, నాగయ్య, రవీంద్ర చారి, అనిల్ కుమార్, సాయి, లవకుశ రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర మండలం లో ఘనంగా పీర్ల పండగ

ప్రజా గొంతుక (హత్నూర జులై 06)



సంగారెడ్డి జిల్లా హత్నూర మండల వ్యాప్తంగా పీర్ల పండుగ (మొహరం పండుగ) ఘనంగా జరుపుకున్నారు.పీర్ల పండుగ అంటేనే మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన పీర్ల పండుగ అందుకే గ్రామాల్లో హిందూ, ముస్లిం, కలిసిమెలిసి, అందరూ సోదరా భావంతో జరుపు కుంటారు ఈ సంవత్సరం కూడా అదేవిధంగా కుల మతాలకు అతీతంగా ఆయా గ్రామాల లో పీర్ల పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు కుల మతాలకతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పేర్లను దర్శించుకున్నారు, అనంతరం అసైదుల ఆట ఆటలతో మహిళలు ఆశన్న. ఊశన్న. ఆట పాటలు పాడుతూ ఆనందంగా ఆడారు, గ్రామంలో అందరూ ఆనందంతో ఈ పండగను హిందూ ముస్లిం అనే తేడా లేకుండా సోదరా భావంతో జరుపుకున్నారు.



# స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

40వ డివిజన్ ఉర్సు బొడ్రాయి వద్ద బీజేపీ సీనియర్ నాయకులు మాచర్ల చిన్నా రావు అదక్షతన బీజేపీ(పూర్వ)భారతీయ జన సంఘం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించాము.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన దయాళ్ మాట్లాడుతూ....డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీ,నెహ్రూ విధానాల లకు వ్యతిరేకంగా అంటే కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి రాజ్యాంగం లోఆర్టికల్ 370 కు వ్యతిరేకంగా ఒక దేశంలో 2 జెండాలు నిషాన్ 2విధానాలు,(చట్టాలు)2ప్రధానులు ఉండవద్దని కోరుతూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి భారతీయ జన సంఘం పార్టీ నీ ఆర్ఎస్ఎస్ పెద్దల తో మాట్లాడి పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ,అటల్ బిహారీ వాజ్ సహకారం తో ఏర్పాటు చేశారు.ఆ విధంగా ఆ పరం పర లో ప్రస్తుత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 రద్దు,అయోధ్య లో రామాలయ నిర్మాణం,3తాలక్ రద్దు.సి.ఏ.ఏ అమలు.... భాగం.... అని అన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ బిజేపీ సీనియర్ నాయకులు మంద బాబు రావు,మేకల లింగమూర్తి,అవునూరి లింగమూర్తి,మామిడాల శ్యామ్ ప్రకాశ్,మాటేటి శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కుపాటు పడాలి

ప్రజా గొంతుక న్యూస్, (జులై 05)సూర్యాపేట:



ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు భాగస్వామ్యం కావాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తెలిపారు. ఆదివారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పిలుపుమేరకు ఆర్యవైశ్య హరిత స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటకు చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంయుక్తకార్యదర్శి సోమ ప్రవీణ్ కుమార్ కుమార్తె నందిని పుట్టినరోజు సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ లోని కనకదుర్గ దేవాలయం లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు క్షీణించిపోతున్న పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మీ ఇంటితో పాటు మీ పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల సందర్భంగా ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటున అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్ కనకదుర్గ దేవాలయం కమిటీ ముప్పారపు బాబురావు, కంది బండ సూరయ్య, మిర్యాల కొండల్ రావు,ఉప్పల సత్యనారాయణ , చల్లా సత్యనారాయణ, బజ్జూరి శ్రీనివాస్, తూడి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు..

# నవోదయ, సైనిక్ స్కూల్లో ప్రవేశానికి ఉచిత శిక్షణ

ప్రజా గొంతుక ప్రతినిధి కాల్వ శ్రీరాంపూర్// మేడిద రవీందర్ రెడ్డి



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆవాస ప్రాంతంలోని విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యం కోసం నవోదయ, సైనిక్ స్కూల్లో ప్రవేశం కోసం ఉచితంగా శిక్షణనివ్వనున్నట్లు ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రెండు తరగతి గదుల నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఆదివారం పాఠశాలను తన సతీమణి ఈర్ల సునీతతో కలిసి సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ఆవాస ప్రాంతంలోని విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యం కోసం అక్కడి ప్రభుత్వ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రుల కోరిక మేరకు ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నవోదయ, సైనిక్ స్కూల్లో ప్రవేశం కోసం ఉచిత శిక్షణను ఇస్తామన్నారు. ఐదో తరగతి పిల్లలతో పాటు నాలుగో తరగతి పిల్లలను కూడా కలిపి, ఈ శిక్షణను ఇస్తామని, పాఠశాల పని వేళల్లో కాకుండా మిగతా సమయాల్లో రోజూ రెండు గంటల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యలో నిపుణులైన సబ్జెక్టు టీచర్ల చేత ప్రత్యేక బోధన చేయిస్తామన్నారు. ప్రైవేట్ లో నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ కోసం రూ. 40 నుంచి 50 వేలు ఖర్చవుతాయని, ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఇది అద్భుతమైన అవకాశమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని వెంటనే ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఈ ఉచిత శిక్షణా సౌకర్యాన్ని పొందాలని ఈర్ల సమ్మయ్య కోరారు.



# బాబు జగ్జీవన్‌రామ్39వ వర్ధంతి

మహమ్మదాబాద్ జులై 6 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంఆయన రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శవంతం అఖండ భారతదేశానికి తొలి దళిత ఉపప్రధాని,సంఘసంస్కర్త ప్రముఖ స్వాతంత్ర యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు సంఘ సమస్కర్త సమతావధి ప్రజా నాయకుడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ శాంతి రాంగ్య నాయక్, ఆర్యవైశ్య ఈసీ సభ్యుడు అనంతయ్య, బిసి సంఘం మండల అధ్యక్షుడు వేణు గౌడ్, చంద్రారెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు



# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఉద్యోగ అవకాశాలు

ప్రజా గొంతుక (హత్నూర జులై 06)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల హత్నూర సంగారెడ్డి డిస్టిక్ ఒకేషనల్ కోర్సు కంప్యూటర్ గ్రాఫ్ అండ్ ఎకనామిక్స్ (సీ జి ఏ), కంప్యూటర్ సైన్స్ (సీ ఎస్), ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఈ సిటీ ) కోర్సులను బోధించుటకు అధ్యాపకుల నియామకం కోసం ఈనెల 8వ తేదీన హైదరాబాద్ లోని సరూర్నగర్ ఎదురుగా ఉన్న (మెట్రో పిల్లర్ నెంబర్ ఏ 1565) వద్ద సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నందు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు, అర్హులైన అభ్యర్థులు బీటెక్ ల లో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్, మెకానికల్,ఆటో మొబైల్, సివిల్ కంప్యూటర్ సైన్స్ లో 60 శాతం మార్కులు కలిగి ఉండాలని ఆయన తెలిపారు, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ లతో 8వ తేదీన హాజరు కావాలని తెలిపారు, ఉద్యోగంలో సెలక్షన్ అయిన అభ్యర్థులకు గరిష్ఠ జీతం నెలకు 48 వేల వరకు పొందవచ్చు అని తెలిపారు,



# ముస్లిం సోదరులకు మొహరం పండుగ శుభాకాంక్షలు గుండెమోని అంజయ్య

గుండె మోని అంజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏ రాజేందర్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో..మొరం పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ పీర్ల పండుగ శు భాకాంక్షలు తెలుపుతూ పండుగలో పాల్గొన్న గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు గుండెమోని అంజయ్య ముదిరాజ్ మరియు మండల్ సీనియర్ నాయకులు కేజే ప్రసాద్ మరియు గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీ జాన్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట్ ఏ రాజేందర్ పాల్గొనడం జరిగింది

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బండారు రాజా

ప్రజా గొంతుక న్యూస్, (జులై 05)సూర్యాపేట:



జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా సూర్యాపేటకు చెందిన బండారు రాజా ను నియమించినట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో బండారు రాజాకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం గౌరవాన్ని నిలబెట్టడం కొరకు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. బండారు రాజా మాట్లాడుతూ సంఘంలో ఆర్యవైశ్యుల గౌరవ ప్రతిష్టల కొరకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు మా శెట్టి అనంత రాములు మాజీ కార్యదర్శి గరినే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 07 జూలై 2025

# దేవాలయంలో ఘనంగా తొలి ఏకాదశి ఉత్సవాలు

పూజారి కి ఘన సన్మానం ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామములోని వేంచేసి ఉన్నటువంటి శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు పరివార పట్టాభి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో తొలి ఏకాదశి సందర్భంగా స్వామి వారి కి అత్యంత వైభవంగా పంచామృతం అభిషేకము అనంతరము తులసిదళార్చన చేయడం జరుగినది. ఆలయ అర్చకులు వి. యోగేంద్ర చార్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి మంగళా శాసనములు పొందారు. అనంతరం దేవాలయానికి పూజారి వచ్చి సంవత్సరం గడిచిన సందర్భంగా గుడి పూజారిని శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీను దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అంబటి వెంకటేశ్వరరావు అంబటి శాంతయ్య ఆలస్యం బసవయ్య వెచ్చ మంగపతి రావు చిన్న అప్పారావు రౌతు అప్పారావు ఇమ్మడి కాశయ్యముత్తినేని వెంకటేశ్వరరావుఇమ్మడిశెట్టినారాయణ రావుఎనిశెట్టికృష్ణారావు యరదేశిగోపాలరావుకొల్లి వెంకటేశ్వరరావు పరిటాల లక్ష్మణస్వామి మాగం కొండలరావు పరిటాల శ్రీను, ఆలస్యం శంకర్ కొత్త మాసు నరేష్ సిరిసాని బాబు ఏసు గోపయ్య,పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# నేడు రాజేంద్రనగర్‌కి సీఎం రేవంత్ రెడ్డి రాక

జయశంకర్ యూనివర్సిటీలో హరిత వనమహోత్సవం %-% కాంగ్రెస్ కార్యకర్తలకు గడ్డం శేఖర్ యాదవ్ పిలుపు శంషాబాద్, జూలై 6 (ప్రజా గొంతుక):



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరుగనున్న హరిత వనమహోత్సవం కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు.పత్రికలకు ఇచ్చిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ"ముఖ్యమంత్రి మన నియోజకవర్గంలో అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతీ కార్యకర్త గర్వపడాలి. ఉద్యమ కాలం నుంచి పర్యావరణ పరిరక్షణపై ముఖ్యమంత్రి గారికి ఉన్న నిబద్ధతను మనం గుర్తించాలి. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉదయం 8 గంటలకే కార్యక్రమ స్థలానికి చేరుకోవాలి," అని అన్నారు."పచ్చదనం పెంపుదల మన భవిష్యత్తుకే మేలుకొలుపు. ఒక్కొక్క మొక్క మన జీవితం వంటి గొప్పదనాన్ని కలిగి ఉంటుంది. ప్రతి మొక్క ఒక శ్వాస, ఒక ఊపిరి. అందుకే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం మన బాధ్యత. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలి," అని శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. జై కాంగ్రెస్ %-% జై సోనియమ్మ %-% జై రాహుల్ గాంధీ %-% జై రేవంత్ అన్న, అంటూ పిలుపునిచ్చారు.

# శ్రీ ఆదిమహావిష్ణు దేవాలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ పరిధిలో తెలంగాణలో రాష్ట్రంలోనే ఏకైక స్వయంభూ శ్రీ దశావతార ఆదిమహా విష్ణు దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి అభిషేకాలు,హెూమాలు,ప్రత్యేక పూజలు వేదపండితులచే నిర్వహించారు. పర్వదిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శనంచుకున్నారు. దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కోయిలగూడెం మహిళా భక్త మండల చేత భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భజన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి పాటలతో భక్తులను అలరించారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ప్రకాంతం జంగారెడ్డి ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్ కోశాధికారి కోయిగూర బాబు జంగం శ్రీనివాస్ రెడ్డి మరియు దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ జన్మదిన వేడుకలు

గండీడ్ జులై 6 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ,సల్కర్ పేట్ గ్రామంలో డాక్టర్ శ్యాం ప్రకాష్ ముఖర్జీ జన్మదిన వేడుకను బూత్ అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు మూస నరసింహ, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు అంజిలయ్య, కాకి నరేష్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, సాంటెం వెంకటేష్, గ్రామ కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గోర్ బంజారాల సిత్లా పండుగనుఘనంగాజరుపుకోవాలి

జాటోతు తన్వేష్ నాయక్ ఇంటర్మీడియట్ బంజారా యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



ప్రతిసంవత్సరం పెద్ద పూసల మొదటి మంగళ వారం 08 తారీకునగోర్ బంజారా ప్రజల మొదటి పవిత్రమైన ప్రకృతిని జంతు జీవ రాశు లనుపంటలు సమృద్ధిగా పండాలని జరిపే పండుగను గోర్ బంజారా ప్రజలు వారి వారి తండాలలో సీత్లాపండుగను ఘనంగా జరుపుకోవాలని ఇంటర్మీడియట్ బంజారా యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాటోతు తన్వేష్ నాయక్ పిలుపునిచ్చారు గోర్ బంజారా ప్రజలు ప్రకృతిని ఆరాధించి పాడి పంటలుజంతు జీవ పాపయ్యపేట ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే ప్రతి గోరుమాటి ప్రజలు సీత్ల పండుగను జరుపుకొనిబంజారా సంస్కృతిని పరిరక్షించాలని కోరారు.

# కాలనీవాసుల ఐక్యం వల్లే అభివృద్ధి సాధ్యమైంది: కాలనీ అధ్యక్షుడు ఎ.కృష్ణ గౌడ్

బడంగ్‌పేటలో శ్రీ వైకుంఠపురం కమిటీ హాల్ ప్రారంభం స్వచ్ఛంద నిధులతో నిర్మించిన హాల్‌కు విరాళదాతలకు ఘన సత్కారం బడంగ్‌పేట, జూలై 6 (ప్రజా గొంతుక):




రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గల శ్రీ వైకుంఠపురం కాలనీ అభివృద్ధి దిశగా ముందుకెళ్తోంది. ప్రభుత్వాన్ని ఆశ్రయించకుండా కాలనీవాసులే స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని తమ కాలనీ అభివృద్ధికి తాము చేయగలిగిన సహాయాన్ని చేస్తున్నారు. ఈ క్రమంలో కాలనీలో అత్యంత అవసరమైన కమిటీ హాల్‌ను స్వంత నిధులతో నిర్మించి ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.కృష్ణ, ఉపాధ్యక్షుడు కోటగిరి కృష్ణరావు, ప్రధాన కార్యదర్శి జి.సురేందర్ కుమార్, కోశాధికారి జె.ఆంజినేయులు, సభ్యుడు కొట్టం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కమిటీ హాల్ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం అందించిన మర్రి జగన్ మోహన్ రెడ్డి సహా, ఇతర విరాళ దాతలకు ప్రత్యేకంగా జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కాలనీ అధ్యక్షుడు ఎ.కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి కార్యక్రమం వెనకా ప్రజల భాగస్వామ్యం ఉండాలి. మా కాలనీ వాసుల ఏకతానే ఈ కమిటీ హాల్ నిర్మాణానికి ప్రేరణ. ప్రభుత్వ సహాయం లేకుండానే స్వచ్ఛందంగా నిధులు సమకూర్చి అందరూ కలిసి దీన్ని సాధించాం. ఇది మా ఐక్యతకు నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టే దిశగా మా కమిటీ పని చేస్తుంది" అని తెలిపారు.అంతేకాక, "ప్రజల సహకారం లేనిదే అభివృద్ధి సాధ్యం కాదు. వైకుంఠపురం ప్రజల ఏకతానికే ఇది నిదర్శనం. మిగతా కాలనీలకూ ఇది ఒక ఆదర్శంగా నిలవాలి" అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వై.సుదర్శన్ రెడ్డి, చెర్కుపల్లి వెంకట్ రెడ్డి, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ నిర్వహించడంతో కార్యక్రమం సందడిగా సాగింది.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ.....

మద్దూరు మండలం// ప్రజాగొంతుక ప్రతినిది//( ఏలూరి,బాలకృష్ణ )జులై::06



నిరుపేదల సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి అన్నారు,జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు,మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో,ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం నిరుపేదల ఇంటి కలను నెరవేరుస్తుంది అన్నారు,ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం, ఇక్కడ ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుంది. ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు వారి కలలను సాకారం చేస్తున్నాయి,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు, ఇది పేదల భవిష్యత్తుకి బలమైన పునాది,కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రకటించిన విధంగా వాటిని అమలు చేసిందని రైతుల కోసం రైతు భరోసా నిధులను విడుదల చేసిందని, తెలిపారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్య మహేష్, మండల పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనుకచంద్రం, పుల్లూరి రాజు, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు



# తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ఎన్నిక

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమ నరసయ్య ప్రజా గొంతుక న్యూస్,(జులై 05)సూర్యాపేట:

తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీని ఆదివారం సంఘ కార్యాలయంలో ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా ఈగ నాగన్న ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్ కోశాధికారిగా మా శెట్టి వెంకన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనరసయ్య నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆర్యవైశ్యుల అభ్యున్నత కృషి చేయాలన్నారు. తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల కన్నా తుంగతుర్తి ఆర్యవైశ్య మండల కమిటీ సమాజ సేవలో ముందుండాలని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపలగూడెం గ్రామంలో గుంటి నర్సమ్మ రాత్రి పడుకున్న తానే అనుకోకుండా అకస్మాత్తుగా నిద్రలోనే మరణించడం జరిగింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా ముదిరాజ్ సంఘం సభ్యులు తెలుసుకోనీ వారి కుటుంబానికి అంతక్రియల నిమిత్తం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. చాప లగూడెం గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య,ముదిరాజ్ సంఘం సభ్యులు గండి సిద్దయ్య,పేర్కంపల్లి మొగులయ్య,గుంటిసాయప్ప, వెంకప్ప,బిచ్చయ్య,చిట్టెల రాములు,కొండా జనేయులు,మల్లేష్,కృష్ణయ్య, యాదయ్య ఉన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ జులై 5 :

మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు నీరుకుళ్ళ మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్షం జనార్దన్ మాట్లాడుతూ దళిత బహుజన సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేసి, భారత ఉప ప్రధానిగా దేశానికే విశేష సేవలందించిన స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఆయన ఆశలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మాదిగల ఐక్య వేదిక కమిటీ సభ్యులు అర్షం జనార్ధన్ మాజీ సర్పంచ్ బలరాం,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్, అర్షం రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అనిల్ ,ప్రధాన కార్యదర్శి కొమ్ముల శరత్, మాజీ ఉపసర్పంచ్, సుధాకర్ , చంద్రమౌళి, రమేష్,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం కొట్లాడుతాం..

“రాజ్యాధికారం ఇచ్చిన కాంగ్రెస్ బంజారా లకు రాజ్యం లో భాగం ఇవ్వరా,,.?”

“మా సొమ్మును వేరే శాఖలకు ఎలా కేటాయిస్తావ్”“భూక్య సంజీవ్ నాయక్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు”భద్రాద్రి/ప్రజాగొంతుక న్యూస్:







సేవాలాల్ సేన నూతన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ కు ఘన సన్మానం,, హాజరైన భూక్య సంజీవ్ నాయక్,.....భవిష్యత్తు ఉద్యమానికి ముందుకు పోతా.... హుస్సేన్ నాయక్...దేశానికీ సైనికులు ఎలానో సబ్బండా వర్ణాలకు సేవాలాల్ సేన సంఘం అలాగా..... సంజీవ్ నాయక్,,,.. ప్రభుత్వము తన మ్యానిపేస్ట్ ఒక్కసారి అయినా చుడాలే అనీ, మంత్రి పదవులు కోసం చేతులు చాచల్సిన అవసరం లేదు అనీ. మనం మన హక్కుల కోసం కొట్లాడి మనం సాదించుకోవాలి అనీ, ఏకపక్షంగా బంజారాలు కాంగ్రెస్కు ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వం అన్యాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు గోర్ బోలిని ఐదోవ(5) షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు,..,, పాల్వంచ పట్టణ పరిధి బంజారా భవన్ లో పాల్వంచ మండల అధ్యక్షులు పరమేష్, జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది, ఈ సందర్భంగా 1),భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ ....2),బానోత్ హుస్సేన్ నాయక్ నూతన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుత నన్ను నమ్మి రాష్ట్ర బాధ్యత ఒప్పాజెప్పిన సంజీవ్ నాయక్ ఆలోచన, సంఘ నిర్మాణానికి, కట్టుబాట్లు తగ్గట్లు ముందుకు సాగుతానని, రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్ సేన కమిటీ నిర్ణయం కు గౌరవిస్తూ ముందు వెళ్తానని పేర్కొన్నారు.... 3),రమేష్ రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆశయాలు, లక్ష్యాలు దిశ నిర్దేశం చేశారు,జిల్లాల వారీగా కమిటీ నిర్మాణం, 9అనుబంధ సంఘాల బాధ్యతలు గుర్తు చేసారు,లగచర్ల, పో డుకు తోడు పాద యాత్ర, సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 ప్రభుత్వ అధికార జయంతి, తండాల పంచాయితీ సాధించిన సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన సంఘము గొప్పతనం అనీ కొనియాడారు,.సభ అధ్యక్షుడు బానోత్ రాములు నాయక్ టియస్ టిటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వహించారు,.. రైతుసేవ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర అధ్యక్షులకు స్వాగతం పలికి నారు, ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు బాబులాల్ నాయక్ కార్యక్రమ విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు, గుగులోత్ దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ 60 నియోజకవర్గములో ఓట్ల ద్వారా ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకపోవడం దారుణం అన్నారు,, చీమల సత్యనారాయణ. తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆశయాలు గొప్పవని, అన్నీ సామాజిక, కులాల హక్కుల కోసం కొట్లాడే సంఘము అనీ అందుకే వర్గ విభేదాలు వదిలి ముందుకు వెళ్తున్న సేవాలాల్ సేన సైనికులు అని కొనియాడారు ,,సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర ధ్యక్షులు భూక్య బాబూలాల్ నాయక్, మాట్లాడుతూ %+రా చీ% 3 స్థానం లో మారో %+రా% తెచ్చి గిరిజన ఉద్యోగస్తులకు న్యాయం చేయాలనీ,సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపవాట్ బాలకృష్ణ మాట్లడతూ ఉద్యోగ సమస్య పరిష్కరించాలని నూతన కమిటీ బాధ్యత ను ఖచ్చితంగా పాటిస్తామని తెలిపారు,, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఇంచార్జ్ సైదా నాయక్, వ్యవస్థాపక సభ్యులు స్వరాజ్ నాయక్,బానోతు కిషన్ నాయక్,చందర్ నాయక్, బాబూలాల్ నాయక్,బాలకృష్ణ చౌహన్,తేజావత్ మోహన్, రామారావు, భాస్కర్ నాయక్, గాదె నర్సిరెడ్డీ, ఉపాధ్యాయ సంఘ నాయకులు కె, వెంకటేశ్వర్లు, తేజావత్ రాములు నాయక్, రుక్మిణి భాయ్, గంశీ. నిర్మల, కాన్సిరామ్, శ్యామ్. విజయ్, రాజేష్, బానోతు ఈరు తదితరులు పాల్గొన్నారు,

# ప్రైవేట్ టీచర్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలి

## టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది ప్రైవేట్ టీచర్లు విద్యారంగానికి ఘనమైన సేవలు అందిస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల టీచింగ్ ఫ్యాకల్టీ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే బాధ్యతను భుజాన వేసుకున్నారు. అయినప్పటికీ వారి సేవలు ప్రభుత్వం గుర్తించడం లేదు. వారి సేవలను గుర్తించి రాష్ట్రంలో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కోదాడ పట్టణంలోని తేజ విద్యాలయంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లకోసం ఒక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. అలాగే రిజిస్ట్రేషన్ చేసి అందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. రాజీవ్ యువకిరణాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డ్స్ వంటి సంక్షేమ పథకాలలో కూడా ప్రైవేట్ టీచింగ్ ఫ్యాకల్టీ కి ప్రాధాన్యత తప్పక ఇవ్వాలి. ప్రైవేట్ టీచర్ల సంక్షేమానికి ప్రత్యేకంగా “టీచర్స్ వెల్ఫేర్ కార్పొరేషన్” ఏర్పాటు చేయాలి ప్రైవేట్ టీచర్ల పిల్లలకు విద్యా రుణాలు, స్కాలర్షిప్‌లు అందించాలి. ఈ సందర్భంగా టిపిటిఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జే. నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లకు వేసవి కాలంలో మొత్తం జీతం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అన్ని విద్యా సంస్థలు తప్పక అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి, కోశాధికారి బత్తిని శ్రీనివాస్, జిల్లా నాయకులు కె.వి. సార్, రాజా రమేష్, శ్రీనివాస్, మల్లికార్జున్ సతీష్ ఎషియాన్ తాజ్ బ్ర శ్రీ ను తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

## బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జూలై 5 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ 124 జయంతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ “ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేంగే “ అనే నినాదంతో ముందుకు సాగి జమ్ము కాశ్మీర్ అంశమైనటువంటి ఆర్టికల్ 370 రద్దు కొరకు తన ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహానేత శ్యాంప్రసాద్ ముఖర్జీ అని ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అప్పటి కాంగ్రెస్ పార్టీ నేత జవహర్ లాల్ నెహ్రూ శ్యామ ప్రసాద్ ముఖర్జీని జైలు పాలు చేసి జైల్లో నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన కూడా మొక్కవోని దీక్ష తోటిపోరాటాలు చేసి ఆర్టికల్ 370 యాక్టు రద్దు చేయాలని పోరాటం చేసిన మహా వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కాంగ్రెస్ 370 యాక్ట్ ను రద్దు చేయకున్నా కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ , శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏదైతే కోరుకున్నారో అఖండ భారతావనిని చేయడానికి కంకణ బద్ధుడైన నరేంద్ర మోడీ 370 ఆర్టికల్ రద్దుచేసి శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నివాళి అర్పించాడని ఇదే విధంగా వారి యొక్క మార్గంలో నడవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి మేకల సుమన్ బూత్ అధ్యక్షులు బత్తుల రాజేష్, నాయకులు దిండిగారి రమేష్, కూరాకుల చంద్రమౌళి, బత్తుల శ్రీధర్, పల్లం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 07 జూలై 2025

# అంగరంగ వైభవంగా పీర్ల పండుగ వేడుకలు

# నిర్వహించిన ముజావర్ షేక్ సైదా

## మొహారం చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ్ పద్మావతి రెడ్డి



ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్ అనేక శతాబ్దాలుగా, "ఇస్లామిక్ సహచరులు"గా పిలువబడే సున్నీ ఇస్లామీయ పండితులు, తమ అనుచరులను ఇమామ్ హుస్సేన్, అతని కుటుంబ సభ్యులు,సహచరుల త్యాగాన్ని స్మరించుకునే కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రోత్సహిస్తూ ఉన్నారు.ఈ సందర్భాలలో, వారు సలాహ్ (ప్రార్థన)లు నిర్వహించడమే కాకుండా, ప్రవక్త ముహమ్మద్ ద్వారా అహ్లే అల్-బైత్‌పై ఉల్లేఖించిన ఖురాన్ వచనాలు, హదీసులను పఠిస్తూ, నిశ్శబ్దంగా సంతాపం వ్యక్తపరిచి కన్నీటి నివాళులు అర్పిస్తారు.ఈ ప్రక్రియలో శరీరదండన లేదా స్వీయవేదన (ధ్వజమెత్తడం) జరగదు. ఇది ఇమామ్ హుస్సేన్ మరణించిన దినమైన ఆశురా నాడు జరిగే ప్రధాన కార్యచరణల్లో ఒకటిగా పరిగణించబడుతుంది. మొహారం 11 రోజుల కార్యక్రమంలో, సున్నీ (ఇమామ్ హుస్సేన్ అనుచరులు) ఆయన చేసిన బలిదానాన్ని స్మరించుకుంటూ సంతాపాన్ని వ్యక్తం చేస్తారు.గత కొన్ని దశాబ్దాలుగా, తెలంగాణ ప్రాంతాల్లో "పీర్ల పండుగ" అనే సాంప్రదాయ సంతాప పర్వదినాన్ని ముస్లింలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంలో, సున్నీ ముస్లింలు ఇమామ్ హుస్సేన్ జ్ఞాపకార్థంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించగా, ముస్లింలు మొహర్రం నెల మొత్తంలో, కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా "గున్నం" అనే అగ్నిగుండం గ్రామంలోని కేంద్ర భాగంలో శాశ్వతంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో తవ్వబడుతుంది.ఈ సందర్భంగా, గ్రామ పరిసరాల్లోని పాత చెట్లను దేవునికి బలిగా అర్పిస్తూ, పెద్ద మంటలు రేపుతారు.సుమారు వారం రోజుల పాటు కొనసాగే ఉత్సవాలలో, గ్రామమంతటా, అనంతరం అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు నిర్వహించబడతాయి.ప్రజలు తమ కోరికలు నెరవేర్చుకోవాలన్న మొక్కుబాటుగా, మండుతున్న నిప్పులపై నడిచే సంప్రదాయాన్ని పాటిస్తారు.అనేక హిందూ మెజారిటీ గ్రామాలలో, పీర్ల పండుగను మత సామరస్యాన్ని ప్రతిబింబించే పండుగగా భావించి, దాని మౌలిక ఆధ్యాత్మిక నేపథ్యాన్ని పక్కన పెట్టి ఉత్సాహంగా జరుపుకుంటారు.ఈ పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ప్రసిద్ధి గల కేంద్రమవుతాయి. ముస్లిం క్యాలెండర్ ప్రకారం మొహారం నెల నుండి సంవత్సరం ఆరంభం అవుతుంది.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో పీర్ల పండుగను ప్రతి ఏడాది పీర్ల చావిడి వద్ద ఘనంగా జరుపుకుంటారు.ఈ పీర్ల పండుగను ముజావర్(మూతావల్లి) షేక్ సైదా, వంశపారంపర్యంగా సాంప్రదాయాన్ని పాటిస్తూ తరతరాలుగా కొనసాగిస్తుండగా గత 40 ఏళ్ల నుండి షేక్ సైదా మొహారం పీర్ల పండగ ను ఎలాంటి ఆదాయం లేకపోయినా తన సొంత ఖర్చులతో ఘనంగా జరుపుతున్నారు. 3,5,షరగత్లో పట్టణంలో పిర్ల ఊరేగింపు , 7,10 షరగత్లో పీర్లకొట్టం ముందర అగ్ని గుండంలో పీర్లు నడిచే కార్యక్రమం భక్తులు ప్రజలు "అసైదుల్లా" అంటూ భక్తితో అగ్ని గుండంలో నడిచి కోరికలు, మొక్కులు కోరుకునే కార్యక్రమం హసేన్ హుసేన్, మౌలాలి,రడ హుస్సేన్, గౌడ్ సంఘం చందమామ పీర్ల ను హుజూర్ నగర్ పుర వీధులలో ఊరేగిస్తుండగా, ప్రజలు,నీళ్ళు ఆరబోస్తూ పీర్ల కు బెల్లం, కొబ్బరి కుడకలు సమర్పిస్తూ పూజలు చేశారు. చివరి రోజు ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి మొహర్రం పీర్ల పండుగ ముగింపు కార్యక్రమాలు, అగ్నిగుండం పూడ్చటం, పీర్లు భక్తులతో హుజూర్ నగర్ పట్టణంలో ఊరేగింపుగా మేళతాళాలతో వెళ్ళి బావి దగ్గరకు వెళ్ళటంతో ముగుస్తాయి.ఈ సందర్భంగా ముజావర్ షేక్ సైదా మాట్లాడుతూ హిందూ ముస్లింలు మతసామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగను జరుపుకుంటారని వందలాది మంది భక్తులు పాల్గొని వాళ్ళు మొక్కలు తీర్చుకోవడం జరిగిందన్నారు.పీర్ల పండుగ ముగింపు కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు పీర్ల ముజావర్ లు షేక్ సైదా, మొయిన్,నాగుల్ మీరాలు ఆమె కు ఘన స్వాగతం పలికారు.పీర్లకు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండం చుట్టూ ప్రదర్శనలు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ హుజూర్ నగర్ పీర్ల చావిడికి అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నామన్నారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్,(జులై 06)సూర్యాపేట:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు (ఎస్) 6 నుంచి 10వ తరగతి 1982 నుంచి 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థిని, విద్యార్థులు శనివారంనెమ్మికల్ ఏవిజి ఫంక్షన్ హాల్ నందు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి గురువులైన శర్మ , చిలుమల రామిరెడ్డి, మహంకాళి కృష్ణమూర్తి, గిలకత్తుల జానయ్య , లను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. 37సంవత్సరాల తర్వాత కలుసుకున్నటువంటి మిత్రులు ఉద్వేగ భరితవాతావరణంలో వారి యొక్క పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు



## పల్లె దవాఖానాల నిర్మాణాలకు బిల్లులు

# మంజూరు చేయాలి

## మాజీ సర్పంచుల ఆర్థిక సంక్షోభం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మన సాక్షి గొంతుక: గొల్లపెల్లి మండలం మల్లన్నపేట్ గ్రామంలో, పల్లె దవాఖాన నిర్మాణానికి సంబంధించిన బిల్లులు రాకపోవడంతో, కాంట్రాక్టర్ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, మండల అధికారులు స్పందించి నిధుల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని, పూర్తయిన నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు

# నూతన కామన్ స్వాగత తోరణం ఏర్పాటుకు భూమి పూజ

## విరాళంగా 10,50,000 అందజేత...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం నుండి సిద్దిపేట రోడ్డుకు కొడవటూర్ సిద్దులగుట్ట దేవస్థానానికి వెళ్లే మార్గంలో పాత కమాన్ తొలగించి, నూతన కమాన్ స్వాగత తోరణం ఏర్పాటు చేయుటకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొబ్బరికాయలు, కొట్టి పూజలు చేశారు.దాత వల్లాద్రి చందన రమణారెడ్డి అజిత్ రెడ్డి అనురాగ్ రెడ్డి 10,50,000 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. తోరణం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సిహెచ్ వంశీ , చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రామకృష్ణ ,భాస్కర్, రాములు, రాజయ్య, కొడవటూరు మాజీ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, కూచన సుప్రీమ్ ,గంగరబోయిన మహేందర్, మిలాపురం కనకయ్య ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ నాయకులు పరామర్శ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గపు పేదల పెన్నిధిఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మండల లోని తమ్మడపల్లి బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని సిద్ధారెడ్డి, బైరగోని దామోదర్, కంసాని కృష్ణారెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి, బాదం శ్రీనివాస్, కాసగోని రాజు, రంగు భానుచందర్, మట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.